ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23.04.2025 సమయం.07.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిన్న పెహల్ గామ్ లో ఉగ్రవాద దాడి అనంతరం కశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగుతోంది.
2. ఉగ్రవాద దాడి దృష్ట్యా ప్రధానమంత్రి నరేంద్ర మోది తన సౌదీ అరేబియా పర్యటన అర్థాంతరంగా ముగించుకుని స్వదేశం తిరిగివచ్చారు.
3. ప్రపంచ దేశాల నాయకులు కశ్మీర్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు.
4. ఐపీఎల్ క్రికెట్లో ఈరోజు హైదరాబాద్ లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది.

----------------------

**MORN. J&K TERRORISTS ATTACK:** నిన్న పెహల్ గామ్ లో ఉగ్రవాద దాడి అనంతరం జమ్మూ కాశ్మీర్ లోని కాశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కాశ్మీర్లోని అనంతనాగ్ జిల్లాలో రాజధాని శ్రీనగర్ కు దాదాపు 85 కిలోమీటర్ల దూరంలో పెహల్ గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో అనేకమంది పర్యాటకులు మరణించారు. ప్రస్తుతం సైన్యం కేంద్ర రిజర్వు పోలీస్ దళం., జమ్మూ కాశ్మీర్ పోలీసుల సంయుక్త దళాలు ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపు జరుపుతున్నాయి. పెహల్ గామ్ లో దాడి జరిగిన ప్రదేశం దగ్గర నుంచి 5 కిలోమీటర్ల పరిధిలో గాలింపు కొనసాగిస్తున్నారు. ప్రత్యేక దళాలు స్నిఫర్ డాగ్స్ ఇతర సాంకేతిక గూఢచర్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉగ్రవాదులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రహదారుల పైన అదనంగా చెక్ పాయింట్లు ఏర్పాటు చేసి సమస్యాత్మక

ప్రాంతాల్లో గాలింపు ముమ్మరం చేశారు. పర్యాటక స్థలాల్లోనూ కీలక వ్యవస్థల వద్ద మెరుపు స్పందన దళాలను మోహరించారు. శ్రీనగర్లో ఈరోజు స్థానిక భద్రత దళాలు ఆర్మీ ఉత్తరాది కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఎం.వి సుచేంద్ర కుమార్ కు ప్రస్తుతం కాశ్మీర్ లోయలో భద్రత పరిస్థితి గురించి వివరాలు అందచేస్తారు. శ్రీనగర్లో గుల్మార్గ్ సోనా మార్గ్ వంటి పర్యాటక స్థలాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. పర్యాటకులు ఎక్కువగా బస చేసే హోటళ్లలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వసంతకాలంలో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు రాష్ట్రానికి వచ్చే సమయంలో ఈ ఉగ్రవాద దాడి జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సహాయ రక్షణ చర్యలు గుర్తింపు ప్రయత్నాలు కొనసాగుతుండడంతో మృతుల తుది సంఖ్యను త్వరలో ప్రకటిస్తామని భద్రతా దళాలు తెలియచేశాయి. శ్రీనగర్లో అనంతనాగ్ లో పర్యాటకులకు సహాయపడేందుకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం ఎమర్జెన్సీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసింది.

**NSD**

----------------------------

**REV. J&K-AMIT SHAH:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సౌదీ అరేబియా పర్యటనను అర్థాంతరంగా ముగించుకొని ఢిల్లీకి తిరిగి వచ్చారు. రెండు రోజుల పర్యటన కోసం నిన్న జెడ్డా చేరుకున్న ప్రధానమంత్రి, నిన్నపహల్ గామ్, జమ్ముకశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో తిరిగి వచ్చారు.నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రధానమంత్రి ఈ రాత్రికి భారత్ కు చేరుకుంటారని భావించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న శ్రీనగర్లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈరోజు ఆయన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహ్ తో కలిసి ఉగ్రవాద దాడి జరిగిన స్థలాన్ని సందర్శిస్తారు. ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడి ఆయన గాయపడిన వారు చికిత్స పొందుతున్న ఆసుపత్రులు సందర్శిస్తారని భావిస్తున్నారు. ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే నిన్న రాత్రి శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా రాజ్ భవన్ కి వెళ్లారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా ఆయన సంబంధిత అధికారులతో భద్రతా సమావేశం జరిపారు. ఈ సంఘటన పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ఉగ్రవాద దాడికి పాల్పడిన వారికి ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.

**NSD**

---------------------------

**J&K-PAHALGAM UPDATES:** జమ్మూ కాశ్మీర్లో పెహల్ గామ్ లో పర్యాటకుల పై ఉగ్రవాద దాడికి నిరసనగా అనేక పార్టీలు బంద్ కు ఈరోజు పిలుపునిచ్చాయి. ఈరోజు కాశ్మీర్ బంద్ పాటించనున్నట్లు కాశ్మీర్ లోయలో వ్యాపార పర్యాటక ప్రయాణ సంస్థల సంఘాలు ప్రకటించాయి. కాశ్మీర్ సెంటర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, జమ్మూ కాశ్మీర్ హోటల్ ఇయర్స్ క్లబ్ ట్రావెల్ సంఘాలు, రవాణా సంస్థలు, రెస్టారెంట్ల యజమానులు, పౌర సమాజ సంస్థలు కూడా కాశ్మీర్ బంద్ కోసం ఈరోజు పిలుపునివ్వగా అనేక మత సంస్థలు మద్దతు ప్రకటించాయి. జమ్మూ ప్రాంతంలో కూడా వివిధ వర్గాల నుంచి బందుకు పిలుపునిచ్చింది. జమ్మూ కాశ్మీర్లో వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాద దాడి బాధితుల పట్ల సంఘీభావంగా కొవ్వొత్తి నిరసన ప్రదర్శన నిర్వహించారు.

**NSD**

---------------------------

**REV. LEADERS- TERROR ATTACK:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన ఎంతగానో ఆవేదన కలిగిస్తోందని అంటూ రాష్ట్రపతి ఈ అమానుషమైన దారుణమైన చర్యను అందరూ నిర్వివాదంగా ఖండించాలని అన్నారు. అమాయకులైన పౌరులపై ఇటువంటి దాడి జరపడం ఎట్టి పరిస్థితుల్లో క్షమించే విషయం కాదని అంటూ ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఉపరాష్ట్రపతి సోషల్ మీడియాలో ఒక సందేశం ఇస్తూ ఇటువంటి హింసాత్మక చర్యలను ఖండించాలని అన్నారు. ఈ ఉగ్రవాద చర్యకు పాల్పడిన వారిని వదిలి పెట్టేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. ఉగ్రవాదుల దుష్ట ఎజెండా ఏనాటికి పూర్తి కాదని ఆయన అన్నారు. బాధితులకు అన్ని విధాల సహాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహా, ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా వివిధ పార్టీల నాయకులు కూడా ఉగ్రవాద దాడిని తీవ్రంగా

ఖండించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ, సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూడా ఈ ఉగ్రవాద దాడిని ఖండించారు.

**NSD**

---------------------------

**REV WORLD LEADERS –CONDEMNATION:** వివిధ ప్రపంచ దేశాల నాయకులు కూడా జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడిని ఖండించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో అమెరికా పూర్తి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు డోనాల్డ్ ట్రంప్ కు ఈ ఉగ్రవాద దాడి గురించిన వివరాలు తెలియచేసినట్లు అమెరికా అధ్యక్ష భవనం పత్రిక కార్యదర్శి కేరోలిన్ లీవిట్ చెప్పారు.

--------- **బైట్ కేరోలిన్ లీవిట్** ----------

ప్రస్తుతం తన కుటుంబంతో భారత్ లో పర్యటిస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కూడా ఈ సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రాష్ట్రపతికి ప్రధానమంత్రికి పంపిన సందేశాల్లో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్ కూడా ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి.

**NSD**

----------------------------

**FUR. REV. PM- SAUDI ARABIA: సౌదీ అరబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వెళ్ళిన** ప్రధానమంత్రి నరేంద్ర మోది తన పర్యటనను కుదించుకున్నప్పటికీ అక్కడ అనేక కీలక అంశాలను చర్చించారని ఆకాశవాణి ప్రతినిధి తెలియచేస్తున్నారు. చర్చల వివరాలు

తెలియచేసిన సందర్భంగా సౌదీ అరేబియాలో భారత రాయబారి అజాజ్ ఖాన్ కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు చెప్పారు.

--------- **బైట్ అజాజ్ ఖాన్** -----------

ఇంధనం, రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సంస్కృతి, ప్రజల మధ్య పరస్పర వినిమయానికి సంబంధించిన పూర్తిస్థాయి సహకారం గురించి ఇరువురు నేతలు సమీక్షించారు. భారత్-మిడిల్ ఈస్ట్, యూరప్ ఆర్థిక కారాడార్ పురోగతిపై కూడ చర్చించి, ఆ పనులను వేగవంతం చేయవలసిన అవసరాన్ని అవసరాన్ని పునరుద్ఘాటించారు.

**NSD**

----------------------------

**NT. INDIA STEEL 2025:** భారత్ ప్రపంచంలో ముడి ఉక్కు ఉత్పత్తి చేసే రెండవ అతిపెద్ద దేశం అని ఉక్కు భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ చెప్పారు. న్యూఢిల్లీలో ఇండియా స్టీల్ 2025 సదస్సు గురించి విలేకరులకు తెలియజేస్తూ ఆయన గత పది నుంచి 12 ఏళ్లలో దేశంలో ఉక్కురంగం గణనీయమైన పెరుగుదల సాధించిందని చెప్పారు. ఉక్కు మంత్రిత్వ శాఖ ఇండియా ఆరవ సంచికను నిర్వహిస్తుందని గురువారం నుంచి ముంబైలో ఈ అంతర్జాతీయ సదస్సు జరుగుతుందని ఆయన చెప్పారు.

**NSD**

----------------------------

**MUMBAI-KIREN RIJIJU** 2025 వక్ఫ్ సవరణ చట్టంలో రెండు ప్రధాన లక్ష్యాలు పేద ముస్లింలకు తోడ్పడడం ఆస్తుల దుర్వినియోగం కాకుండా నివారించడం అని మైనారిటీ వ్యవహారాల కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. వక్ఫ్ సంస్కరణ ప్రచార చైతన్య కార్యక్రమంలో భాగంగా ముంబైలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన భారత్ వంటి పెద్ద దేశంలో ప్రతి అంగుళం భూమిని కూడా సక్రమంగా వినియోగించడం అవసరమని అన్నారు.

------------ **బైట్ కిరిణ్ రిరిజు** -------------

**NSD**

---------------------------

**NT. IPL CRICKET:** ఐపీఎల్ క్రికెట్లో ఈరోజు హైదరాబాద్ లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది. ఈ రోజు సాయంత్రం ఏడున్నరకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

---------------------------

**PUNJAB- OM BIRLA:** పటిష్టమైన,స్వావలంబన భారత్ ను నిర్మించడంలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉద్బోధించారు. దేశ పునర్నిర్మాణం, నూతన ఆవిష్కరణలు, అంతర్జాతీయ నాయకత్వం దేశాభివృద్ధి అంశాల విషయంలో చొరవ చూపాలని పిలుపునిచ్చారు.

**NSD**

---------------------------

**REV. J&K-AMIT SHAH:**
Union Home Minister Mr Amit Shah held a high level review meeting with senior officials in Srinagar after the dastardly terrorist attack on tourists in Pahalgam. The Home Minister is scheduled to visit the site of the terrorist attack along with Lieutenant Governor Manoj Sinha today. He is also expected to interact with eyewitnesses and visit the hospitals where the injured are being treated. Union Home Minister landed in Srinagar last night and proceeded directly to Raj Bhawan. Earlier, the Home Minister also held a meeting with the concerned officials through video conferencing over the incident. Expressing his anguish Mr Shah asserted that those involved in this dastardly act of terror will not be spared.

**MORN. J&K TERRORISTS ATTACK**
In Jammu and Kashmir, security across the Kashmir Valley has been increased manifold after killing of several tourists in a terrorist attack in Pahalgam yesterday. The location of the attack is around 85 kilometres from Srinagar, in South Kashmir's Anantnag district. The joint combing operation by Army, CRPF, and J&K Police is underway in the region. The

operation has been expanded to 5 Kilometre radius from the attack location in Pahalgam. Special forces, sniffer dogs and other technical intelligence means have been deployed to track down the attackers.
Additional checkpoints have been set up on highways and in sensitive areas and quick reaction teams have been deployed near key installations and tourist hotspots. Northern Army Commander Lt Gen MV Suchendra Kumar will be briefed by local formation commanders in Srinagar today on the present security situation in the Valley.

The frisking operations in Srinagar, and other tourist places like Gulmarg and Sonamarg have been intensified. Security has been increased around small, medium, and large hotels where tourists are staying to prevent any potential incidents. The attack targeting tourists at the peak of the spring travel season has raised serious concerns. Top security sources said that the final figure of those killed is being compiled as rescue and identification efforts continue.

**J&K-PAHALGAM UPDATES**

In Jammu and Kashmir, Bandh Calls have been announced to protest the killing of Tourists in Pahalgam. The Valley business and travel trade bodies have announced a Kashmir Bandh tomorrow in protest against the barbaric killing.

The statements jointly issued by the Chamber of Commerce and Industries Kashmir (CCIK), Jammu and Kashmir Hoteliers Club (JKHC), All Travel Associations, transporters, restaurant owners, and civil society groups. "We have called for Kashmir Bandh on April 23.Several religious amalgamations have supported the bandh call.

In Jammu region, the Jammu bandh has also been called by business bodies and cross section of the society.

People from multiple areas across Jammu and Kashmir organised candlelight protests to express their sympathy with the tourists who were attacked by terrorists in the Pahalgam area of South Kashmir's Anantnag district.

Reports said Northern Army Commander Lt Gen MV Suchendra Kumar is arriving to Srinagar from New Delhi tomorrow.
He will be briefed by local formation commanders on the present security situation in Kashmir Valley. He was in New Delhi for a conference

**REV. LEADERS- TERROR ATTACK**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have condemned the terrorist attack on tourists in Pahalgam. Terming it as shocking and painful, the President said, it is a dastardly and inhuman act which must be condemned unequivocally. The President said, attacking innocent citizens is utterly appalling and unpardonable. She expressed condolences to the families who have lost their dear ones and prayed for the quick recovery of the injured. In a social media post, Mr Dhankhar said that such acts of violence are reprehensible and deserve our strongest condemnation.

Prime Minister Modi said, those behind the heinous act will not be spared and will be brought to justice. In a social media post, the Prime Minister said, their evil agenda will never succeed. He also expressed his condolences to those who have lost their loved ones and prayed for the injured to recover at the earliest. Mr Modi added that all possible assistance is being provided to those affected.

Jammu and Kashmir Lieutenant Governor Manoj Sinha and Chief Minister Omar Abdullah and Leaders across party lines have strongly condemned the terror attack. Union Minister and BJP President Jagat Prakash Nadda, has said Narendra Modi Government follows a zero-tolerance policy against terrorism and those involved in this heinous act will not be spared. He said, the Prime Minister is personally monitoring the situation. Defence Minister Rajanth Singh said, the dastardly attack on innocent civilians is an act of cowardice and highly reprehensible. I&B Minister Ashwini Vaishnaw also condemned the cowardly attack and expressed his condolences to the families of the victims. Bihar Chief Minister and senior JD(U) leader Nitish Kumar, Union Minister and LJP (R) Chief Chirag Paswan, Congress President Mallikarjun Kharge, Leader of Opposition Rahul Gandhi, West Bengal Chief Minister Mamata Banerjee and Samajwadi Party Chief Akhilesh Yadav have also condemned the incident.
<<>>

**REV WORLD LEADERS –CONDEMNATION:** Leaders across the globe have condemned yesterday's terrorist attack in Jammu and Kashmir. U.S. President Donald Trump called up Prime Minister Narendra Modi and expressed deep condolences for the loss of innocent lives and assured full U.S. support to help bring the attackers to justice. Ministry of External Affairs emphasised that both nations stand united against terrorism. Earlier White House Press Secretary Karoline Leavitt said Trump had been briefed

on the attack. She described the attack as brutal and reaffirmed U.S. commitment to global peace and security. U.S. Vice President J.D. Vance, currently in India with his family, also expressed sorrow over the attack, calling it heartbreaking. The U.S. State Department labeled the attack as unjustifiable, reaffirming solidarity with India and the victims' families. President Trump Trump also shared his condolences on Truth Social and extended his full support and deepest sympathies. He wrote, the news from Kashmir is deeply disturbing and prayed for the souls of those who lost lives and for the recovery of the injured. Russian President Vladimir Putin extended his condolences to President Droupadi Murmu and Prime Minister Narendra Modi on the killing of several tourists in the Pahalgam terrorist attack. He said, the brutal crime has no justification whatsoever. He hoped that the organisers and perpetrators of the attack will face a deserved punishment.

**NT. INDIA STEEL 2025**

Minister of State for Steel and Heavy Industries, Bhupathi Raju Srinivasa Varma today said that India is the second-largest producer of crude steel in the world. Briefing the media about India Steel 2025 in New Delhi today, Mr Varma emphasized that over the past 10 to 12 years, the country's steel sector has witnessed rapid growth. He further informed that the Ministry of Steel will organise the 6th edition of India Steel, an International Conference-cum-Exhibition, from Thursday in Mumbai. Mr Varma said that the event will bring together all stakeholders of the steel and allied industries under one roof.

**FUR. REV. PM- SAUDI ARABIA:**

Prime Minister Narendra Modi cut short his state visit to Saudi Arabia **following a terror attack in Pahalgam, Jammu and Kashmir.** The Prime Minister was originally expected to return tonight. Our West Asia correspondent reports, despite the shortened trip, Prime Minister's visit to the Kingdom of Saudi Arabia had several key outcomes. The two leaders reviewed the full spectrum of cooperation, covering energy, defence, trade, investment, technology, culture, and people-to-people exchanges. Progress on the India-Middle East-Europe Economic Corridor was also discussed,

with both sides reaffirming their shared vision and commitment to accelerating work on the initiative. Four important agreements including in the area of space, health and anti-doping were signed during the bilateral engagements. A significant outcome of the visit was the expansion of the Strategic Partnership Council from two to four committees, underscoring the growing depth of bilateral ties. The two leaders also welcomed the progress made by the Joint High-Level Task Force on Investments. Saudi Arabia has expressed interest in investing in a wide range of sectors in India, including energy, petrochemicals, infrastructure, technology and fintech. Prime Minister Modi also expressed his appreciation to His Royal Highness Crown Prince Mohammed bin Salman for the care and support extended to the 2.7 million-strong Indian diaspora living in the Kingdom.

**NT. IPL CRICKET**

In IPL T20 Cricket, chasing a target of 160 runs, Delhi Capitals defeated Hosts Lucknow Super Giants by 8 wickets at Ekana Stadium in Lucknow. DC scored 161 runs for the loss of 2 wickets. Earlier, put in to bat, Lucknow Super Giants posted 159 runs for the loss of six wickets in stipulated 20 overs. Delhi Capitals had won the toss and opted to field. Delhi currently hold the second place in the standings, while Lucknow are placed at fifth spot.

Tomorrow , Sunrisers Hyderabad will clash with Mumbai Indians in Rajive Gandhi International stadium, Hyderabad at 7.30 pm

**PUNJAB- OM BIRLA**

Lok Sabha Speaker Om Birla has exhorted the youth of the Nation to become active stakeholders in building a strong and self-reliant Bharat. He called upon the youth to engage themselves proactively in nation building, innovation and global leadership and contribute in the country's growth story. Mr Birla was at Lovely Professional University (LPU), near Jalandhar, as the Chief Guest on its Annual Cultural Festival and Study Grant Awards. He said, the idea of Vikshit Bharat-2047 provides a vision that encompasses economic growth, social equity, global leadership and sustainability. Mr Birla mentioned that India today is being recognised globally for its vibrant youth population who are excelling in all domains.

Member of Parliament, Ashok Mittal was also present on the occasion.